క్లుప్తంగా

హామీలను నెరవేర్చాలి

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా సీఎం కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్లు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. గురువారం కల్వకుర్తి లేబర్ అధికారికి కార్మికులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, యాదయ్య, సుదర్శన్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

ఉప్పునుంతల: మండలంలోని లక్ష్మాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ స్టేషన్లను తహసీల్దార్ శైలేంద్రకుమార్ పరిశీలించారు. మౌలిక వసతులపై ఆరా తీశారు. ఓటర్ల వివరాలను తెలుసుకున్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని పోలింగ్ బూత్‌లను ఆర్డీఓ నాగరాజు గురువారం పరిశీలించారు. మండలంలో మొత్తం 54 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని ఆర్డీఓ పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేసే అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. డీటీలు విష్ణువర్ధన్‌రావు, ప్రభాకర్, ఆర్‌ఐ.గోవింద్‌రెడ్డిలు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

అమ్రాబాద్: మండల కేంద్రానికి చెందిన ముస్లిం, బీసీ మహిళలు గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు బురాన్, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా దుర్గా ప్రసాద్


దుర్గాప్రసాద్

కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు దుర్గా ప్రసాద్‌ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నాడు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు ఆచారికి కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కు పంపిణీ

పెద్దకొత్తపల్లి: మారేడు మాన్‌దిన్నె గ్రామానికి చెందిన దివ్యాన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.31 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు బాధితుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో చంద్రయ్య, ఉపసర్పంచ్ కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ పత్రాల దహనం

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సెకండ్ ఏఎన్‌ఎంలు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఏఎన్‌ఎంల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న రెండో ఏఎన్‌ఎంలను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఫర్వీనా, శ్రీవిద్య, భాగ్య, మంజుల, పద్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

అచ్చంపేట రూరల్: దళిత బాలిక నిఖిత కుటుంబానికి న్యాయం చేయాలని దళిత సంఘం నాయకుడు మీసాల విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో దళిత, వివిధ సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మన ప్రాంతాన్ని మనమే పాలించుకుందామని, స్థానిక నాయకులకే ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, శ్రీనివాసులు, మల్లికార్జున్, మల్లేష్, సత్యనారాయణ, మహేష్, పవన్, సంతోష్, మహబూబ్‌అలీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలతో సమావేశం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ ప్రభాకర్ బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఓటుహక్కు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

కందనూలు : ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యామ్ సుందర్, జిల్లా సంఘం అధ్యక్షుడు బచ్చురామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసిందని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించాలని ఆర్యవైశ్యులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచెర్ల రమేష్, కోశాధికారి శివ, జగదీశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్, మిరియాల రాజయ్య, చంద్రకుమార్, శ్రీరాములు, గంధం ప్రసాద్, ఎలిమే సత్యం, మెడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, బొడ్డు రమణ, స్వామి, గంధం వెంకటేష్, భలాన్‌పల్లి అశోక్, పూరి వెంకటేష్,పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల దివ్యాంగులకు పెంచిన పింఛన్‌కు సంబంధించిన ప్రొసిడింగ్‌లను ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అందజేశారు. మండలంలో మొత్తం 579 మంది దివ్యాంగులు ఉన్నారని ఎంపీడీఓ తెలిపారు.

విద్యారంగంపై ప్రత్యేక దృష్టి


పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బాలరాజు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. రూ.కోటి నిధులతో అదనపు గదుల నిర్మాణం, డైనింగ్ హాల్, ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను పరిశీలించారు. విద్యార్థినులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, నాయకులు మనోహర్, రాజేశ్వర్‌రెడ్డి, తులసీరాం, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన



కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లికల్ రోడ్డు పూర్తిగా మురుగుతో దర్శనమిస్తోందని దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కాంగ్రెస్ కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎల్లికల్ రోడ్డుపై మురుగు పారుతున్న ప్రాంతంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ రోడ్డు నుంచి సుమారు 50 గ్రామాల వరకు ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ జాం ఏర్పడటంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్న నిరసనకారులను శాంతింపజేశారు. కార్యక్రమంలో తర్నికల్ సర్పంచ్ పాండు, శ్రీకాంత్ రెడ్డి, లింగం, శంకర్ నాయక్, నాని, ఆరిఫ్, చంద్రశేఖర్, జంగయ్య, వంశీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు

పెద్దకొత్తపల్లి: మహిళలను, విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని షీటీం ఇన్‌చార్జ్ వెంకటయ్య అన్నారు. గురువారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గురువారం షీటీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. షీటీం అధికారులు శ్రీను, వెంకటేష్, వెంకటమ్మ, అనిత, ప్రత్యేకాధికారి లత పాల్గొన్నారు.

క్వింటాల్ బియ్యం వితరణ


బియ్యం అందజేస్తున్న గ్రామస్తుడు

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ గద్దర్ సంతాప సభకు 100 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. కార్యక్రమంలో కళాకారులు వెంకటయ్య, భిక్షపతి, అంజయ్య, బాలయ్య, శివుడు, భారతమ్మ, వీరారెడ్డి, సాయిలు, ద్రోణరెడ్డి, శ్రీను, సాయిలు, బాలు, వెంకటయ్య, శేఖర్‌గౌడు, రాములు, వాసు తదితరులు ఉన్నారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ

తాడూరు: మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని డీఆర్‌డీఓ నర్సింగరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయ ఆవరణను పరిశీలించి ఉపాధి కూలీలచే మొక్కలు నాటేందుకు గుంతలను తీయించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మాట్లాడుతూ ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వెయ్యి మొక్కల చొప్పున మొక్కలు నాటాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి పవన్, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు శర్మ ఉన్నారు.

మీసేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోవాలి

అచ్చంపేట రూరల్: కుల, ఆదాయ, స్థానిక ధృవపత్రాలను మీ సేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకుని అక్కడే పొందాలని తహసీల్దార్ పాండు కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో మీ సేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. నాయబ్ తహసీల్దార్ అశోక్‌కుమార్, ఆర్‌ఐలు కృష్ణాజీ, శశిధర్‌రావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా స్వామి

పెద్దకొత్తపల్లి: సమగ్ర శిక్ష ఉద్యోగుల మండల అధ్యక్షుడిగా స్వామి, ప్రధాన కార్యదర్శిగా లింగం, ఉపాధ్యక్షుడిగా రాముయాదవ్ తదితరులను ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు శివలింగం ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కొల్లాపూర్: మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి గురువారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో చింతలపల్లి జగదీశ్వర్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో వర్షం కోసం రైతులు గ్రామ దేవతలకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరద పాశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, నాయకులు, రైతులు ఉన్నారు.

మంత్రిని కలిసిన కోశాధికారి

కల్వకుర్తిరూరల్: మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డిని లయన్స్ క్లబ్ పట్టణ కోశాధికారి, హ్యూమన్‌రైట్ నాయకుడు గోవింద్ శ్రీనివాస్ గురువారం మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నోట్ పుస్తకాలు పంపిణీ


నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్ ప్రాథమిక పాఠశాలలో వనితా క్లబ్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, నోట్ పుస్తకాలను వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ అర్థం శ్రీనివాసులు పంపిణీ చేశారు. చంద్రయాన్-3 విజయవంతంపై కావడంతో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీనివాసులు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కోశాధికారి ప్రవీణ్, సువర్ణ, ప్రధాన కార్యదర్శి హైమావతి, కోశాధికారి పద్మ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ మల్లేష్, రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు సాయిరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ చత్రునాయక్ గురువారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు 250 నోట్ బుక్కులను అందజేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ గంధం సూర్యం, హెచ్‌ఎం రామస్వామి, ఉపాధ్యాయులు జ్యోతి, వార్డు సభ్యులు భరత్, శీను, రమేష్, కర్నాటి శ్రీనివాసులు, రాంబాబు, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా శ్రీకాంత్

అమ్రాబాద్: తహసీల్దార్‌గా శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి బదిలీపై వెళ్లగా, నారాయణపేట జిల్లా నుంచి సాధారణ బదిలీలో భాగంగా శ్రీకాంత్ అమ్రాబాద్‌కు వచ్చారు.

బీఆర్‌ఎస్ సభకు తరలిరండి

పెంట్లవెల్లి: వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సభకు మండల బీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలిరావాలని గురువారం మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో కోరారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు



తాడూరు: మండలంలోని శిర్సవాడలో గురువారం లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చారు. పూజారి కపిలవాయి జగదీశ్వరాచారి పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం


అధికారులను నిలదీస్తున్న కుమ్మెర ఎంపీటీసీ

నాగర్‌కర్నూల్‌రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎంపీపీ నర్సింహారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ప్రగతి నివేదికలను చదివుతుండగా ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారు. గ్రామాల్లో సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని అధికారులను నిలదీశారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశుద్ధ్య సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. అగ్రికల్చర్ ఏఓ నర్మద, కుమ్మెర ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ

తాడూరు: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో 67వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి తిరుపతయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం అనిల్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, ఎస్‌పీసీ సెక్రెటరీ ప్రసాద్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి పవన్, ఆయా పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ


లింగాలలో భారతదేశం ఆకారంలో విద్యార్థులు


పెంట్లవెల్లిలో..

లింగాల: ఇస్రో శాస్త్రవేత్తల కృషిని కొనియాడుతూ గురువారం సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట విద్యార్థులు భారతదేశ పటం ఆకారంలో కూర్చొని సంబరాలు జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొజెక్టర్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధృవంపై అడుగిడిన సన్నివేశాన్ని చూపించారు. వినోద్ ఖన్నా, బాలస్వామి, హెచ్‌ఎం శేఖర్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: చంద్రయాన్-3 విజయవంతంపై గురువారం మండలంలోని మల్లేశ్వరం యూపీఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. చంద్రయాన్-3 నమూనాను చేసి శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం


పెద్దూరులో సమస్యలు తెలుసుకుంటున్న దిలీపాచారి, నాయకులు

ఉప్పునుంతల: కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కర్ణాటక రాష్ట్రం సంక్లేస్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంజునాథ్ గురువారం మండలంలోని లక్ష్మాపూర్, మర్రిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో స్థితిగతులు, సమస్యలను ఆయన తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు జగన్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మహిళలు రాజకీయాలతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని జాతీయ బీసీ కమిషన్ ఆచారి, కర్ణాటక ఎమ్మెల్యే భరత్‌షెట్టీలు పిలుపునిచ్చారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నర్సింహా ఆధ్వర్యంలో మహిళా మోర్చా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆచారి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం మహిళలు చురుకుగా పాల్గొనాలని కోరారు. కౌన్సిలర్ మంజులా రాఘవేందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ పార్వతి, జయమ్మ, సువర్ణ, పావని తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

తెలకపల్లి: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ నాయకుడు దిలీపాచారి అన్నారు. గురువారం మండలంలోని పెద్దూరు, గౌరెడ్డిపల్లి, బొప్పల్లి, ఆలేరు, దాసుపల్లి గ్రామాలలో ఆయన సందర్శించారు. గ్రామగ్రామాన బీజేపీ, ఇంటింటికి దిలీపాచారి అనే కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పెద్దూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నా పట్టించుకోలేదని, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరేంద్రాచారి, బాబుసాగర్, భాస్కర్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్ కొత్తపల్లి రవికుమార్‌రెడ్డి, జాకీర్ ఉస్సేన్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

కందనూలు: గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణను హైకోర్టు ప్రకటించడంపై గురువారం జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా నాయకుడు కొండ నగేష్ మాట్లాడుతూ కోర్టు తీర్పు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. పోల్దాస్ రాము, సైదులు, పర్వతాలు, శ్రీను పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

కల్వకుర్తి రూరల్: హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం అయ్యిందని బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి పాండు ఆరోపించారు. గురువారం పట్టణంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా వాసుదేవరెడ్డి జన్మదిన వేడుకలు


కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న దివ్యాంగులు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం వికలాంగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కందనూలు నిరంజన్ కేక్ కట్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం దివ్యాంగులకు రూ.3016ల పెన్షన్‌ను రూ.4016కు పెంచడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజశేఖర్, బాలీశ్వర్, శ్రీశైలం, కృష్ణయ్య, ప్రసాద్, వెంకటయ్య పాల్గొన్నారు.

రోడ్లను పరిశీలించాలని వినతి



నాగర్‌కర్నూల్ రూరల్: మండలంలోని శ్రీపురంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించాలని పంచాయతీరాజ్ అధికారికి గ్రామస్తులు విన్నవించారు. గురువారం పంచాయతీరాజ్ కార్యాలయంలో గ్రామానికి చెందిన ఓర్సు బంగారయ్యతో పాటు మల్లేష్, రాములు, భీముడు, నయిం తదితరులు ఉన్నతాధికారులకు కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా సీసీ రోడ్లు నిర్మించారని వివరించారు.

హమాలీ కుటుంబానికి ఆర్థికసాయం

లింగాల: మండల కేంద్రానికి చెందిన హమాలీ మాకం సలేశ్వరం కొన్ని రోజుల కిందట మృతి చెందాడు. దీంతో శ్రీరామ హమాలీ సంఘం నాయకులు అండగా నిలిచారు. తోటి హమాలీలు పోగు చేసిన రూ.5 వేలు గురువారం మృతుడి కుటుంబానికి అందజేశారు. సంఘం అధ్యక్షుడు నాగార్జున, ఉపాధ్యక్షుడు తిర్పతయ్య, కోశాధికారి లక్ష్మయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని నార్యనాయక్ తండాకు చెందిన రవి ఇటీవల షాద్‌నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తల్లి బుచ్చమ్మ బాధితుడికి కుమారుడికి రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, బోజ్యానాయక్, శ్రీను, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

వీరారెడ్డికి నివాళి

బిజినేపల్లి: పీఏసీఎస్ మాజీ చైర్మన్ తూము వీరారెడ్డి బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి గురువారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆలయ నిర్మాణానికి రూ.10 వేల విరాళం

వెల్దండ: మండలంలోని నారాయణపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి గురువారం సిరమోని రమేష్ రూ.10వేల విరాళం అందజేశారు. సర్పంచ్ అంజినాయక్, నాయకులు నరేష్, సురేందర్, శ్రీనునాయక్, తారాసింగ్, మజిలాల్, శంకర్, లచ్చిరాం, చిన్న, నర్సింహ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కల్వకుర్తి టౌన్: కేజీబీవీలలో పనిచేస్తున్న సమగ్ర సర్వశిక్ష అభియాన్ కల్వకుర్తి, ఊర్కొండ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని పట్టణంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు విజయ్‌భాస్కర్, కృష్ణ, కోశాధికారి స్వప్న, మహిళా అధ్యక్షురాలు శిల్ప ఎన్నికయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కల్వకుర్తి టౌన్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని లేబర్ కార్యాలయంలో అధికారి మహేందర్‌కు గురువారం కార్మికులు, సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు శ్రీనివాసులు, ప్రభాకర్, యాదయ్య, సుదర్శన్, సీఐటీయూ జిల్లా నాయకులు ఆంజనేయులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.